

రామకృష్ణాపూర్ : 2వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



భీమారం : మిర్చీల బండి వద్ద ప్రచారం చేస్తున్న చెరుకు సరోత్తమారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే మరింత ప్రగతి

- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి
- ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

చెన్నూర్, నవంబర్ 15: ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరో సారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. చెన్నూర్ పట్టణంలోని 8వ వార్డులోని బట్టిగూడెం, చింతలగూడెం, సొన్నాయిల వాడ, మెయిన్ రోడ్డు, ఎమ్మెల్యే కాలనీల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు జోడు శంకర్, జగన్నాథుల శ్రీను, తుమ్మ రమేశ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖాజా ఖంరొద్దీన్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు గడ్డం మల్లన్న, సుంకరి సంతోష్, తుమ్మ శ్రీనివాస్, నెన్నల భీమయ్య, కొప్పుల ప్రభాకర్, కొప్పుల రవి, లపాక నారాయణ, ఆరీఫ్, కోమటిపల్లి రమేశ్, తగరం అశోక్, చకినారపు రాజేశ్, వేముల మహేందర్, కొండపర్తి వెంకటరాజం, నిమ్మల సంతోష్, రాసపాక శ్రీశైలం, తగరం శంకర్, ముత్యాల సత్యవతి, చీర్ల సత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### బాల్కసుమన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

చెన్నూర్ రూరల్ నవంబర్ 15: చెన్నూర్ మండలంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని చెన్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లె దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగాపూర్, కిష్టంపేట, పొక్కూర్, ఎర్రగుంటపల్లి, కొమ్మెర, బీరెల్లి ముత్తరావుపల్లి కత్తరశాల గ్రామాల్లో ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతితో కలిసి ఆయన బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని గానీ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మూడు గంటల కరెంట్ ఇచ్చి గృహ అవసరాలకు అసలు కరెంట్ అనేది ఉండదని దామోదర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, మాజీ జడ్పీటీసీ బెల్లంకొండ కరుణసాగర్ రావు. రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రత్న సమ్మిరెడ్డి, సర్పంచులు అయిత పార్వతి, అన్నల మానస, డెబ్బ రవీందర్, బుర్ర రాకేశ్ గౌడ్, మాడ సుమలత నాయకులు తాళ్లపెల్లి కిరణ్ గౌడ్, ఆకుదారి సమ్మయ్య, వడ్లకొండ రవి గౌడ్, నాయకులు అయిత సురేశ్‌రెడ్డి, మాడ మాదవ రెడ్డి, అన్నల తిరుపతి, తుపాకుల సంతోష్, బండారి సత్యనారాయణ, చెరుకు తిరుపతి రెడ్డి, తదితలులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకుల ప్రచార ర్యాలీ.

మందమర్రి, నవంబర్ 15: కారు గుర్తుకు ఓటువేసి చెన్నూర్ అసెంబ్లీ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను బీఆర్ఎస్ నాయకులు కోరారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్, పాతబస్టాండ్, అంగడిబజార్, రామన్ కాలనీ, ఒకటి, రెండు, మూడవ జోన్‌లోని కార్మిక కాలనీలు, శ్రీపతినగర్, దీపక్ నగర్, ఊరు మందమర్రి, ఊరు రామకృష్ణాపూర్, ఎర్రగుంటపల్లి, మార్కెట్, పాలచెట్టు ఏరియా, ప్రాణహిత కాలనీ, విద్యానగర్, యాపల్ ఏరియా, అంగడిబజార్ ఏరియాల్లో బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. పలు కాలనీల్లో మహిళలు బతుకమ్మలు ఆడుతూ ప్రచారం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను గెలిపించాలని కోరారు. ఐదేండ్లలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ వేలాది కోట్ల నిధులను తీసుకువచ్చి నియోజక వర్గ రూపురేఖలు మార్చారని తెలిపారు. మళ్లీ కేసీఆర్ సీఎంగా, ఎమ్మెల్యేగా బాల్క సుమన్ ఉంటేనే తెలంగాణతో పాటు నియోజక వర్గం అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జైపూర్ : శెట్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకుల ర్యాలీ

### బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కృషి చేయాలి

భీమారం, నవంబర్ 15 : చెన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని దానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తమరెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గద్దెరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. అన్ని వర్గాలకు కేసీఆర్ అండగా ఉన్నారన్నారు. ప్రతి కార్యకర్త బుల్లెట్‌ల దూసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేముల శ్రీకాంత్ గౌడ్, వేముల ప్రణీత్ గౌడ్, కొత్తపోటు రాజేశ్వర్ రెడ్డి, బండి సంపత్, కట్ట నాగరాజు, వార్డు సభ్యులు తదిరులున్నారు.

### జైపూర్ మండలంలో..

జైపూర్, నవంబర్ 15: మండల కేంద్రంతో పాటుగా మండలంలోని పెగడపల్లి, గంగిపెల్లి, శెట్‌పల్లి, ఎల్కంటి గ్రామాల్లో జడ్పీటీసీ మేడి సునీత ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

### బాల్కసుమన్ గెలుపుతోనే అభివృద్ధి

కోటపల్లి, నవంబర్ 15 : చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి బాల్క సుమన్‌తోనే సాధ్యమని కోటపల్లి ఎంపీపీ మంత్రి సురేఖ అన్నారు. మండలంలోని సర్వాయిపేటలో ఎంపీపీ మంత్రి సురేఖ, ఏఎంసీ వైస్ చైర్మన్ బైస ప్రభాకర్, సర్పంచ్ పసునూటి వసంత కుమారి, లింగన్నపేట గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎరినాగుల ఓదెలు, సర్పంచ్ దాగామ రాజు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన బాల్క సుమన్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, రెండోసారి చెన్నూర్ ఎమ్మెల్యేగా బాల్క సుమన్‌ను గెలిపిస్తే చెన్నూర్ నియోజకవర్గం సమస్యలు లేని నియోజకవర్గం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కడార్ల ధనంజయ్, గుగ్లోత్ రాజేశ్ నాయక్, గుగ్లోత్ బాపు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### క్యాతనపల్లిలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

రామకృష్ణాపూర్, నవంబర్ 15: క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో జోరుగా బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్‌లో 1వ వార్డులోని తారక రామా కాలనీ, అల్లూరి సీతారామరాజునగర్‌లో వార్డు కౌన్సిలర్ పోగుల మల్లయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, నాయకులు డాక్టర్ రాజా రమేశ్ బాబు, చంద సదానందం, ఆశనవేని సత్యనారాయణ, పిల్లి సతీశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 2వ వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో జోడు పంపుల ఏరియా, జ్యోతినగర్, తిలక్‌నగర్, కనకదుర్గా కాలనీలో సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు బ్యాండ్ మేళం (చప్పుళ్ళ)తో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ చెన్నూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, సీనియర్ నాయకుడు నీలం శ్రీనివాస్‌గౌడ్, వార్డు నాయకులు వెంకటేశ్, సతీశ్, మల్లయ్య, శ్రీనివాస్, రవి, రేణుకుంట్ల పోషయ్య, మహిళలు పాల్గొన్నారు. 20వ వార్డులో చెన్నూరు అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ గెలుపే లక్ష్యంగా కౌన్సిలర్ బోయినపల్లి అనిల్‌రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పట్టణ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ ఆత్మకూరి మహేందర్, సీనియర్ నాయకులు గోపు రాజం, మహిళా నాయకురాలు రెడ్డమ్మ, యూత్ నాయకులు గోనే రాజేందర్, వామన మూర్తి, వార్డు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో చెన్నూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ గెలిపించాలని ప్రచారం చేశారు.



చెన్నూర్ రూరల్ : ప్రచారంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ బాపురెడ్డి



కోటపల్లి : సర్వాయిపేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మంత్రి సురేఖ, నాయకులు

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

- ఫ్లాగ్‌మార్చ్‌లో బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య



ఫ్లాగ్ మార్చ్‌లో ఏసీపీ పంతాటి సదయ్య, సీఐ, ఎస్ఐలు, పోలీసులు

తాండూర్, నవంబర్ 15 : ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య పేర్కొన్నారు. బుధవారం తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఏసీపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీస్ స్టేషన్ల పరిధిలోని సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉండాలన్నారు ఎక్కడ ఏ సంఘటన జరిగినా క్షణాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు మనం రక్షణ కల్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాండూర్ సర్కిల్ కార్యాలయం నుంచి ఐబీ కేంద్రం వరకు సీఐఎస్ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు, మాదారం, భీమిని, కన్నెపల్లి ఎస్ఐలు రాజశేఖర్, అశోక్ , మహేశ్, నరేశ్, ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి



కాసిపేట : ఫ్లాగ్ మార్చ్‌లో సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐలు, పోలీసులు

కాసిపేట, నవంబర్ 15 : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఉత్తర్వుల మేరకు డీసీపీ రామ్‌నాథ్ కేకన్, బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య ఆదేశాల మేరకు మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. దేవాపూర్ ఆటో స్టాండ్ నుంచి శ్రామికనగర్, ప్రసన్నాంజనేయ నగర్, పాత అంగడి బజార్, గొల్లవాడ, రాంపూర్ ఏరియా మీదుగా తిరిగి ఆటో స్టాండ్ వరకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా కల్పిస్తూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. 70 మంది మందమర్రి పోలీస్ సర్కిల్ సిబ్బంది, ఎఫ్ కంపెనీ సీఆర్‌పీఎఫ్ బలగాలు, ఉమెన్ బెటాలియన్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, కాసిపేట ఎస్ఐ గంగారాం, పలువురు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందారంలో ఫ్లాగ్ మార్చ్..



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

జైపూర్, నవంబర్ 15: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని శ్రీరాంపూర్ సీఐ రమేశ్‌బాబు అన్నారు. జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్, భీమారం, జైపూర్ పోలీసులు కవాతులో పాల్గొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కవాతులో ఎస్ఐలు ఉపేందర్‌రావు, రాజేశ్, రాజవర్ధన్‌తో పాటు ఆయా పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.